క్లుప్తంగా

కమాన్ నిర్మాణం పూర్తి



వీరభద్రేశ్వరస్వామి కమాన్

ధారూరు: మండల కేంద్రంలో శ్రీవీరభద్రేశ్వర స్వామి కమాన్ నిర్మాణం పూర్తయింది. దాతల సహాయంతో నిర్మించిన కమాన్‌తో పాటు, శ్రీబసవేశ్వరస్వామి విగ్రహాన్ని ప్రారంభించడానికి ఫిబ్రవరి 22న ముహూర్తం ఖరారు చేశారు. ప్రారంభోత్సవానికి పలువురు పీఠాధి పతులు రానున్నట్లు సమాచారం.

స్టడీ మెటీరియల్ అందజేత



విద్యార్థినులకు స్టడీ మెటీరియల్ అందజేస్తున్న నీరజ

యాలాల: గణతంత్ర దినోత్సవం సందర్భంగా శుక్రవారం బీసీ బాలికల వసతి గృహ పదో తరగతి విద్యార్థినులకు తాండూరు మున్సిపల్ కౌన్సిలర్ నీరజ స్టడీ మెటీరియల్ అందజేశారు. పేద విద్యార్థులకు తన వంతుగా సహాయ సహకారాలు అందించేందుకు ఎప్పుడూ ముందుంటానని ఆమె పేర్కొన్నారు. ఈ సందర్భంగా కౌన్సిలర్‌కు వసతిగృహ వార్డెన్ భాగ్యలక్ష్మి కృతజ్ఞతలు తెలిపారు.

ఉపాధి అవకాశాలు కల్పిస్తాం

కొడంగల్: నిరుద్యోగ యువతకు ఉపాధి, ఉద్యోగ అవకాశాలు కల్పించడానికి రేవంత్ రెడ్డి ప్రభుత్వం కృషి చేస్తుందని ఎంపీపీ ముద్దప్ప దేశ్‌ముఖ్, మున్సిపల్ చైర్మన్ జగదీశ్వర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం ఆయన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. నియోజకవర్గ నిరుద్యోగులకు ఉపాధి కల్పించేందుకు ప్రత్యేక ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు ఎంపీపీ తెలిపారు. కొడంగల్ మున్సిపల్ పరిధిలో అభివృద్ధి, విద్యా వైద్యం, ఉపాధి మౌలిక సదుపాయాల కల్పనకు రూ.292 కోట్లతో ప్రతిపాదనలు సిద్ధం చేసి, ప్రభుత్వానికి పంపించినట్లు తెలిపారు.

విద్యార్థుల తల్లిదండ్రులకు సన్మానం



విద్యార్థి తల్లిదండ్రులను సన్మానిస్తున్న ఉపాధ్యాయులు

యాలాల: ఈ ఏడాది పాఠశాలకు వందశాతం హాజరైన విద్యార్థుల తల్లిదండ్రులను శుక్రవారం ఉపాధ్యాయులు ఘనంగా సన్మానించారు. మండల పరిధి రాస్నం గ్రామం ఉన్నత, ప్రాథమిక పాఠశాలలో 9 మంది విద్యార్థులు ఒక్క దుమ్మాకొట్టకుండా బడికి వచ్చారని, ఈ దిశగా ప్రోత్సహిస్తున్న తల్లిదండ్రులకు తమ వంతుగా సన్మానించినట్లు హెచ్‌ఎం గాజుల వీరేశం తెలిపారు. అనంతరం ఆ విద్యార్థులకు జ్ఞాపికలను బహూకరించారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ జనార్దన్‌రెడ్డి, ప్రాథమిక పాఠశాల హెచ్‌ఎం శ్రీనివాస్, మోహన్, మాధవి, మధుసూదన్, సక్కుబాయి, మమత తదితరులు ఉన్నారు.

ఉద్యాన పంటలను ప్రోత్సహించాలి

బొంరాస్‌పేట: దీర్ఘకాల పంటలైన పండ్లు, అటవీజాతి మొక్కల పెంపకానికి రైతులకు.. ఐక్యరాజ్యసమితి అందిస్తున్న ప్రోత్సాహకాన్ని ఇవ్వాలని జీకేఎఫ్ సిబ్బంది కోరారు. ఈ మేరకు జిల్లా ఉద్యానవన శాఖ అధికారి చక్రపాణికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కేంద్రంలో డీహెచ్‌ఓ మాట్లాడారు. కార్బన్ క్రెడిట్ ప్రోత్సాహకాలను తెలుగు రాష్ట్రాల్లో అందిస్తుందన్నారు. తెలంగాణలో జీకేఎఫ్ ఆగ్రో ఫారెస్టు ప్రైవేట్ లిమిటెడ్ భద్రాచలం ఆధ్వర్యంలో జిల్లాలో జాగృతి రూరల్ డెవలప్‌మెంట్ అందిస్తోందని తెలిపారు. ఆరు నెలలుగా గుర్తించిన రైతులకు ప్రోత్సాహకం ఇవ్వాలన్నారు.

దీక్ష చేపట్టిన శివ భక్తులు

కొడంగల్ రూరల్: మహా శివరాత్రిని పురస్కరించుకుని శివ భక్తులు కొందరు శుక్రవారం దీక్షలను చేపట్టారు. ఈ సందర్భంగా మహాదేవుని ఆలయంలో అర్చకుడు రాచయ్య స్వామి, హస్నాబాద్ శివాలయం అర్చకుడు ప్రేమ్‌శంకర్‌స్వామిల ఆధ్వర్యంలో శివలింగానికి పంచామృతాభిషేకం, విభూతి, గంధం, కుంకుమ, సుగంధ ద్రవ్యాలతో అభిషేకం చేశారు. అలంకరణ అనంతరం శివాష్టోత్తర శతనామావళి, పంచాక్షరి స్తోత్రం, లింగాష్టకం, ధూప దీప నైవేద్యాలను సమర్పిస్తూ మంగళ హారతులు పట్టారు. ఆధ్యాత్మిక చింతన, భక్తితో భగవంతున్ని కొలిస్తే.. మనసుకు ప్రశాంతత చేకూరుతుందని, తద్వారా చేపట్టే కార్యక్రమాలు దిగ్విజయంగా కొనసాగుతాయని అర్చకులు చెప్పారు.

జెండావిష్కరణకు నోచుకోని దవాఖానా



దవాఖానాలో ఎగరని జాతీయ జెండా

దోమ: రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా దేశమంతా జాతీయ జెండా ఎగరగా.. బొంపల్లి పల్లె దవాఖానా బోసిపోయింది. విషయాన్ని గ్రహించిన వార్డు సభ్యుడు చంద్రశేఖర్, ఏఎన్‌ఎం సలీమాను జెండా ఎందుకు ఎగురవేయలేదని ప్రశించగా.. తమకు ఎలాంటి ఆదేశాలు లేవని, మెడికల్ ఆఫీసర్ లేదా జిల్లా వైద్యాధికారి చెబితే ఆవిష్కరిస్తామని ఆమె సమాధానం చెప్పినట్లు సమాచారం. ఆమె నిర్లక్ష్య సమాధానంతో అసహనం చెందిన వార్డు సభ్యులు.. జిల్లా అధికారులకు ఫిర్యాదు చేస్తామని తెలిపారు. ఇదిలా ఉండగా.. బొంపల్లి అంగన్‌వాడి కేంద్రంలో సర్పంచ్ సురేశ్ జాతీయ జెండాను ఎగురవేసేందుకు యత్నించగా.. పతాకం తలకిందులుగా ఎగిరింది. గమనించిన ప్రధానోపాధ్యాయుడు షఫీ.. జెండాను సరిచేసి ఆవిష్కరింప చేశారు.

చివరిసారి.. మేమే ఆవిష్కరిస్తాం

బషీరాబాద్: గణతంత్ర దినోత్సవం సందర్భంగా మండల పరిధి గ్రామాల్లో సర్పంచులే జాతీయ జెండాలను ఆవిష్కరించారు. వాస్తవానికి రిపబ్లిక్ డేన పంచాయతీ కార్యదర్శులు, అధికారులు పతాకం ఎగురవేయాల్సి ఉంటుంది. అయితే ప్రథమ పౌరుల పదవీకాలం ముగుస్తుండటంతో.. ఈ ఒక్కసారి తామే ఎరుగవేస్తామని సర్పంచులు కార్యదర్శులను ఒప్పించి ముువ్వన్నెలను ఎగురవేయడం గమనార్హం. ఎంపీడీఓ కార్యాలయం ఎదుట ఎంపీపీ కరుణ, తహసీల్ ఆఫీస్ ఎదుట తహసీల్దార్ వెంకటయ్య, పాఠశాలల్లో ప్రధానోపాధ్యాలు ఆవిష్కరించారు.



బషీరాబాద్‌లో.. సర్పంచ్ ప్రియాంక



పెద్దేముల్: రుక్మాపూర్‌లో సర్పంచ్ శివలీల తదితరులు



పరిగి: భరతమాత వేషధారణలో చిన్నారి



దౌల్తాబాద్: గ్రామ పంచాయతీ కార్యాలయంలో

ఘనంగా గణతంత్ర దినోత్సవం

గణతంత్ర దినోత్సవ వేడుకలు అంబరాన్నంటాయి. ఊరువాడా త్రివర్ణ పతాకాలు రెపరెపలాడాయి. భారత రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకొని ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాలు, పాఠశాలలు, కూడళ్ల తదితర ప్రాంతాల్లో జాతీయ జెండాలను సకల జనులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పలువురు ఉత్తమ సేవకులకు ఉన్నతాధికారులు ప్రశంసాపత్రాలు అందజేయగా.. విద్యాలయాల్లో సాంస్కృతిక కార్యక్రమాలు, ఆటల పోటీలు నిర్వహించారు. ప్రతిభ చూపిన విద్యార్థులకు నిర్వాహకులు బహుమతులు ప్రదానం చేశారు. – సాక్షి, నెట్‌వర్క్

తాండూరు టౌన్: తన నివాసంలో జెండా వందనం చేస్తున్న మాజీ ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి





ధారూరు: పోస్టాఫీసు ఆవరణలో జెండా ఎగురవేస్తున్న పోస్టుమాస్టర్ పురుషోత్తమ్‌రెడ్డి



తాండూరు టౌన్: జాతీయ నాయకుల వేషధారణలో చిన్నారులు



కొడంగల్: జాతీయ నాయకుల వేషధారణలో చిన్నారులు



తాండూరు టౌన్: తెలంగాణ మైనారిటీ బాలిక గురుకుల పాఠశాలలో.. ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి



కొడంగల్ రూరల్: విద్యార్థి అక్షయకు బహుమతి అందజేస్తున్న మాజీ ఎమ్మెల్యే గురునాథ్‌రెడ్డి



యాలాల: బాలుర ఉన్నత పాఠశాలలో చిన్నారుల సాంస్కృతిక ప్రదర్శన



కొడంగల్: తహసీల్దార్ కార్యాలయంలో.. తహసీల్దార్ విజయ్‌కుమార్



కొడంగల్: కడా కార్యాలయంలో ప్రత్యేక అధికారి వెంకట్‌రెడ్డి



కుల్కచర్ల: ఎంపీడీఓ కార్యాలయంలో



పెద్దేముల్: జాతీయ నాయకుల వేషధారణలో చిన్నారులు. చిత్రంలో ఎస్‌ఐ కాశీనాథ్ తదితరులు



పరిగి: క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే రామ్మోహన్‌రెడ్డి



మర్పల్లి: తహసీల్ కార్యాలయ ఆవరణలో తహసీల్దార్ గణేశ్ తదితరులు



దోమ: మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ అనసూయ తదితరులు



దౌల్తాబాద్: పోలీస్‌స్టేషన్‌లో ఎస్‌ఐ శ్రీశైలం..



మోమిన్‌పేట: మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీఓ శైలజరెడ్డి



బొంరాస్‌పేటలో..



తాండూరు టౌన్: దేవతామూర్తుల వేషధారణలో ఆకట్టుకున్న చిన్నారులు



తాండూరు రూరల్: తహసీల్ కార్యాలయం వద్ద తహసీల్దార్ తారాసింగ్, సిబ్బంది



పూడూరు: పీఏసీఎస్ కార్యాలయం వద్ద.. పీఏసీఎస్ చైర్మన్ సతీశ్‌రెడ్డి తదితరులు



బంట్వారం: సహకార సంఘం కార్యాలయం వద్ద పీఏసీఎస్ చైర్మన్ రాంచంద్రారెడ్డి తదితరులు



వికారాబాద్ అర్బన్: కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ఎదుట జెండా వందనం చేస్తున్న నాయకులు

రక్తదానం.. మరొకరికి ప్రాణదానం



కొడంగల్ రూరల్: రక్తదానం చేస్తున్న నాయకులు



యాలాల: రక్తదానం చేస్తున్న బుయ్యని శ్రీనివాస్‌రెడ్డి

ఎంపీపీ ముద్దప్ప దేశ్‌ముఖ్

కొడంగల్ రూరల్: రక్తదానం చేయడం మరొకరికి ప్రాణదానం చేయడంతో సమానమని ఎంపీపీ ముద్దప్ప దేశ్‌ముఖ్ అన్నారు. శుక్రవారం పట్టణంలోని ఓం ట్రేడింగ్ కంపెనీ దుకాణంలో జియో లైఫ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన రక్తదాన శిబిరాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. అత్యవసర సమయంలో మరో ప్రాణాన్ని కాపాడటానికి రక్తం ఎంతో అవసరమన్నారు. శిబిరం నిర్వహించడం అభినందనీయమని, ఇలాంటి సేవా కార్యక్రమాలు మరొకరికి ఆదర్శంగా నిలవాలన్నారు. శిబిరంలో 33మంది రక్తదానం చేసినట్లు నిర్వాహకులు ఆనంద్ లాహోటి తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఆర్.జగదీశ్వర్‌రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ శివకుమార్‌గుప్తా, నిర్వాహకులు ఆనంద్ లాహోటి, మాజీ జెడ్పీటీసీ భాస్కర్, నాయకులు ప్రశాంత్, పున్నం చంద్ లాహోటి, జయతీర్థాచారీ, మురహరి వాసిష్ఠ, రతన్‌లాల్ లాహోటి, మిఠాయి రాజేందర్, దాము తదితరులు పాల్గొన్నారు.

యాలాలలో..

యాలాల: మండల పరిధి జక్కేపల్లి సమీపంలో ఆర్‌బీఎల్(రాడికల్ బయో ఆర్గానిక్స్ లిమిటెడ్) కంపెనీ ఎండీ, కాంగ్రెస్ నాయకుడు బుయ్యని శ్రీనివాస్‌రెడ్డి రక్తదానం చేశారు. మార్వాడీ యువ మంచ్ ఆధ్వర్యంలో నిర్వహించిన శిబిరంలో ఆయన రక్తదానం చేశారు. రక్తదానం చేయడంతో మరొకరి ప్రాణాలు కాపాడిన వారిమవుతామని, ఇందుకు దాతలు ముందుకు రావాలని పిలుపునిచ్చారు.

ఆలయ నిర్మాణానికి విరాళం



ఆలయ కమిటీకి విరాళం అందజేస్తున్న స్వామి

కుల్కచర్ల: మండల కేంద్రంలో నిర్మిస్తున్న శివాలయం నిర్మాణానికి యువజన కాంగ్రెస్ నాయకులు కుమ్మరి స్వామి శుక్రవారం రూ.50వేలను విరాళంగా అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మికచింతనను అలవర్చుకోవాలని సూచించారు. వీరశైవ సమాజం నాయకులు శేఖర్, రవిచందర్, చంద్రకాంత్, ప్రకాష్, వినోద్, సంగప్ప, ప్రేంకుమార్, సతీష్ ఉన్నారు.

చదువు భవిష్యత్తుకు పునాది

- నిర్లక్ష్యం చేస్తే మూల్యంచెల్లించక తప్పదు
- విశ్రాంత ఉపాధ్యాయుడు బిచ్చిరెడ్డి



ప్రధానోపాధ్యాయుడికి నగదు అందజేస్తున్న విశ్రాంత ఉపాధ్యాయుడు బిచ్చిరెడ్డి

దోమ: చదువు విద్యార్థి భవిష్యత్తును నిర్ణయిస్తుందని, నిర్లక్ష్యం చేస్తే తగిన మూల్యం చెల్లించాల్సి ఉంటుందని విశ్రాంత ఉపాధ్యాయుడు సి.బిచ్చిరెడ్డి హెచ్చరించారు. శుక్రవారం మండల కేంద్రం జిల్లా పరిషత్ పాఠశాలలో గణతంత్ర దినోత్సవ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ప్రభుత్వ పాఠశాలలో విద్యనభ్యసిస్తున్న విద్యార్థులు.. కష్టపడి చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆయన ఆకాంక్షించారు. రాబోయే పదో తరగతి పరిక్షల్లో 10 జీపీఏ సాధించిన విద్యార్థులకు రూ.10వేలు ప్రోత్సాహకం ఇవ్వాలని కోరారు. ఈ సందర్భంగా బిచ్చిరెడ్డి, ప్రధానోపాధ్యాయుడు రాములుకు సదరు నగదును అందజేశారు. అనంతరం ఉపాధ్యాయులు.. బిచ్చిరెడ్డిని శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో సర్పంచ్ రాజిరెడ్డి, ఉపసర్పంచ్ గోపాల్‌గౌడ్, కో ఆప్షన్ సభ్యుడు ఖాజపాషా, జెడ్పీటీసీ మాజీ సభ్యుడు లక్ష్మయ్య ముదిరాజ్, పాఠశాల చైర్మన్ జ్యోతి, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

గ్రామాలను అన్ని రంగాల్లో అభివృద్ధి చేశాం

వైస్ ఎంపీపీ మల్లేశం

దోమ: గ్రామాలను అన్ని రంగాల్లో అభివృద్ధి చేశామని వైస్ ఎంపీపీ మల్లేశం తెలిపారు. మండల పరిధి మోత్కుర్, గుండాల, బుద్లాపూర్ గ్రామాల్లో నూతనంగా నిర్మించిన గ్రామ పంచాయతీ భవనాలను శుక్రవారం సర్పంచులు కేశవులు, సుజాత, మరోనిబాయితో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. మాజీ సీఎం కేసీఆర్ గ్రామాలను అభివృద్ధి చేయడంలో ప్రత్యేక శ్రద్ధ చూపారని తెలిపారు. ప్రతి జీపీకి నూతన భవనంతో పాటు, పల్లె ప్రకృతి వనం, నర్సరీ, డంపింగ్ యార్డ్, క్రిమిటోరియం, క్రీడా ప్రాంగణాలను ప్రజలకు అందుబాటులోకి తెచ్చారని పేర్కొన్నారు. వీధుల్లో సీసీరోడ్లు, నాలాల నిర్మాణాలను చేపట్టి గ్రామాలను సుందరంగా తీర్చిదిద్దినట్లు వెల్లడించారు. కార్యక్రమంలో ఉపసర్పంచులు శ్రీకాంత్‌రావు, రుక్మిణి, వార్డు సభ్యులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



మోత్కుర్‌లో జీపీ కార్యాలయాన్ని ప్రారంభిస్తున్న వైస్ ఎంపీపీ మల్లేశం తదితరులు